క్లుప్తంగా

శాతనకోటలో వరి పంట కోత ప్రయోగం



కోత ప్రయోగంలో వచ్చిన దిగుబడిని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

నందికొట్కూరు: మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో శుక్రవారం నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారుల సమక్షంలో సిబ్బంది బీపీటీ 5204 రకం వరి పంట కోత ప్రయోగం చేశారు. 5×5 చదరపు మీటర్ల ఏరియాలో 21. 77 కేజీలు బరువు దిగుబడి వచ్చిందని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వై. వీ మురళీకృష్ణ తెలిపారు. ఎకరాకు దాదాపు 35. 24 క్వింటాళ్ల వరి దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి విజయశేఖర్, ఏఓ షేక్షావలి, క్రాప్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అజ్మతుల్లా, రైతు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పురుగు మందుల దుకాణాల్లో తనిఖీ



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ పవన్ కుమార్

వెలుగోడు: పట్టణంలోని పురుగు మందుల షాపులను శనివారం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఓ మాట్లాడుతూ స్టార్ ఆగ్రో ఏజెన్సీస్ దుకాణంలో అనుమతులు లేని రూ.1.6 లక్ష విలువగల 46 కేజీల బయోమందుల అమ్మకాలు నిలుపుదల చేశామన్నారు. ఏ 2, ఏ 3 ధ్రువీకరణ కలిగిన బయోమందులు మాత్రమే విక్రయం చేయాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకష్ణ పాల్గొన్నారు.

నాగుపాము కలకలం



నాగుపామును పట్టుకున్న మోహన్

మహానంది: బుక్కాపురం గ్రామానికి చెందిన మౌలాలి నివసిస్తున్న గుడిసెలో శనివారం నాగుపాము ప్రత్యక్షం అవడంతో కుటుంబ సభ్యులు భయాందోళన చెందారు. వెంటనే వారు అయ్యన్ననగర్ గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ మోహన్ గ్రామానికి చేరుకుని పామును పట్టుకుని సమీపంలోని అడవిలో వదిలేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



ఎన్‌సీడీ సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శారదాబాయి

బండిఆత్మకూరు : జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శారదాబాయి శనివారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం మండల పరిధిలో జరుగుతున్న ఎన్‌సీడీ 3.0 సర్వేను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు. మహిళల్లో రక్తహీనత నివారణపై అవగాహన కలించారు. కార్యక్రమంలో డాక్టర్ భావనా రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ మనీషా, ఏఎన్‌ఎం దేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి



రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు: పట్టణంలోని జి.పుల్లారెడ్డి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం చాంద్‌బాషా, అకాడమిక్ డైరెక్టర్ సాయిప్రణీత్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా గణిత దినోత్సవం

మిడుతూరు: స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ హైస్కూల్‌లో శనివారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవ వేడుకలకు ఎంఈఓ -2 శ్రీనాథ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ సేవలను గుర్తుచేశారు. పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులను తిలకించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కరస్పాండెంట్ శివకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్

- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు
- పలు సేవా కార్యక్రమాలు



బండిఆత్మకూరు మండలంలో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు



ఆత్మకూరు పట్టణంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నందికొట్కూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న జగన్ అభిమానులు



పాములపాడులో జగనన్న జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: శ్రీశైలం నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆత్మకూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, వెలుగోడులో నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, బండిఆత్మకూరు మండలంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు సుజాతమ్మ, చిన్నసంజీవరెడ్డి, మహానంది మండలంలో పార్టీ నాయకులు శరబారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేకులు కట్‌చేసి పంచిపెట్టారు. శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బడుగు, బలహీనవర్గాలకు, పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ ప్రదాత అని చెప్పారు. ప్రధానంగా ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి, రైతు భరోసా, 108 సర్వీసులు, రైతులకు రైతు భరోసా, పంటలకు గిట్టుబాటు ధర, పంటలు నష్టపోతే రైతులకు పరిహారంతోపాటు, మూడు రాజధానులను ఏర్పాటు చేసి రాయలసీమ, కోస్తా ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడిచి పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. వెలుగోడులో క్రాంతి వికలాంగుల సేవా కేంద్రంలో శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, నాయకులు వికలాంగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బైరాపురం షేక్‌మహబూబ్‌బాషా, రమణ, రాజేష్, రవినాయక్, లక్ష్మిరెడ్డి, బండెల మాబు, ఇందిరేశ్వరం నారాయణరెడ్డి, వెలుగోడు సర్పంచ్ జైపాల్, పట్టణాధ్యక్షుడు ఇలియాజ్‌ఖాన్, దేశం తిరుపంరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్, దూదేకుల పెద్దమౌలాలి, జైసింహారెడ్డి, కొండా మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, కందుల వెంకటసుబ్బారెడ్డి, మాధవరెడ్డిలతో పాటు వివిధ గ్రామాల పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

నందికొట్కూరు: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు కోకిల రమణారెడ్డి, జెడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్యాల నాగిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి, మన్సూర్ పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్‌యాదవ్, సర్పంచు జనార్దన్‌గౌడు, నాయకులు ఉపేంద్రారెడ్డి, జబ్బార్, అబుబక్కర్, మాధురి, విజ్జి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా వేడుకలు

పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట తదితర గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. జెడ్పీటీసీ పుల్యాల దివ్య, పార్టీ మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి పాలూరు వెంకటేశ్వర్లు, నాయకులు నాగశేనారెడ్డి, పులేంద్రనాయుడు, గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- పాములపాడు మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కో ఆప్షన్‌సభ్యుడు ముర్తుజాఅలీ, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, మాజీ సర్పంచు బాలునాయక్ కేక్‌కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి, చరణ్, పుల్లయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.
- కొత్తపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలరాజు, మాజీ నాగంపల్లి సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
- మిడుతూరులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించి వైఎస్సార్ సీపీ నాయకులు బన్నూరు నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ లోకేశ్వరరెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.
- జూపాడుబంగ్లా మండలంలో జెడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ నాగార్జునరెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకటరమణ, నాయకులు తరుణ్‌కుమార్‌రెడ్డి, విజయ్, చిన్న మల్లయ్య, మహేశ్వర రెడ్డి, పుల్లారెడ్డి, సుంకిరెడ్డి, హరికృష్ణ, గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



మహానంది మండలంలో శరాభారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు



కొత్తపల్లిలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు



మిడుతూరు మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జూపాడుబంగ్లా మండల కేంద్రంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అమిత్‌షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు

నందికొట్కూరు: బీఆర్ అంబేడ్కర్‌ను కించపరిచేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. అమిత్ షాకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, వెంకటేశ్వరగౌడు, గోవిందు, శేఖర్, అశోక్, వెంకటేశ్వర్లు, కృష్ణ, సురేష్, రామన్న, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

23న నిరసన

ఆత్మకూరు: కేంద్ర మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 23న ఆత్మకూరు పట్టణంలోని గౌడ్ సెంటర్‌లో నిరసన తెలియజేస్తున్నట్లు పట్టణ ప్రముఖ వైద్యులు, బీసీ సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ నాగన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు మల్లెఎలిషా, శీలం శేషు మురహరి, మల్లయ్య తెలిపారు. శనివారం పాత బస్టాండులోని అంబేడ్కర్ భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

వెలుగోడు: మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు రైతులు విత్తిన దశ నుంచి వంట కోత వరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ పవన్ కుమార్ సూచించారు. మండలంలోని వేల్పనూరు గ్రామంలో రబీలో సాగు చేసిన మొక్కజొన్న పంటను డీఆర్సీ ఏఓ హేమలతతోతో కలసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ మొక్కజొన్నను రబీలో నవంబరు నెలలో విత్తుకుంటే మంచిదని తెలిపారు. ఆలస్యంగా విత్తుకునే వంటలో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. కంచె పంటగా లేదా అంతర పంటగా నెపియర్ గడ్డిని వేసుకుంటే పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, స్వర్ణలత పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

మిడుతూరు: విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం వడ్డించాలని ఎంపీడీఓ దశరథరామయ్య సూచించారు. మండల పరిధిలోని తిమ్మాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. అదేవిధంగా బైరాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సంజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23న మండల సర్వసభ్య సమావేశం

మిడుతూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం ఉదయం 10:30గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దశరథరామయ్య తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ

మహానంది: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశించారు. గాజులపల్లెలోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకటరెడ్డి, సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మాతా శిశు సంరక్షణ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే చిన్న చిన్న కారణాలతో వెనక్కి పంపొద్దని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఆయన వెంట ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రూపేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయం

వెలుగోడు: రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస గౌడ్ తెలిపారు. మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి 14 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారిణి స్వర్ణముఖి, డీటీ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, వీఆర్ఓ వెంకట శివుడు పాల్గొన్నారు.

గువ్వలకుంట్లలో రెవెన్యూ సదస్సు

కొత్తపల్లి : మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయం ఎదుట శనివారం తహసీల్దార్ ఉమారాణి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి వినతికి నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపుతామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మశమ్మ, వీఆర్వో చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండల పరిధిలోని జలకనూరు గ్రామంలో శనివారం తహసీల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ భూ సమస్యలపై ఎనిమిది వినతులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు ఎల్లయ్య, ఆర్ఐ జహంగీర్, వీఆర్వో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఆత్మకూరు: బీజేపీ కూటమి ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, అధ్యక్షుడు రజాక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ధనుంజయ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు రణధీర్, నాయకులు మంజుల, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమిషనర్ బేబి

నందికొట్కూరు: క్రిస్మస్ పర్వదినాన్ని పురుస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమిషనర్ బేబి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సేవలు మరవలేనివని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వాణి, చాంద్ బాషా, రవూఫ్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలూరులో పారిశుద్ధ్య పనులు

పాములపాడు: మండలంలోని తుమ్మలూరు గ్రామంలో శనివారం సర్పంచ్ వరప్రసాదరావు పారిశుద్ధ్య పనులు చేయించారు. క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఈ పనులు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. రాత్రి వేళలో క్రైస్తవులు ప్రార్థనలకు వెళ్లేందుకు ఇబ్బంది పడకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టామని వివరించారు.

మహానందిలో వీకెండ్ సందడి



స్వామి దర్శనం కోసం క్యూలో వేచివున్న భక్తులు

మహానంది: వీకెండ్ సందర్భంగా శనివారం మహానందిలో భక్తుల సందడి నెలకొంది. సాధారణ భక్తులతో పాటు పలు ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఉదయం, సాయంత్రం జరిగిన అష్టవిధ మహా మంగళ హారతుల సమయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

పగిడ్యాల: క్రిమి సంహారక మందులు, రసాయనిక ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ హెచ్చరించారు. శనివారం స్థానిక మల్లికార్జున ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. స్టాక్, సేల్స్ రిజిష్టర్‌లను ఆయన పరిశీలించారు. ప్రతి రోజు నోటీస్ బోర్డులో స్టాక్ వివరాలను నమోదు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే దుకాణ లైసెన్స్‌ను రద్దు చేస్తామని మురళీకృష్ణ హెచ్చరించారు. అనంతరం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రబీ సీజన్ కింద సాగైన పంటలకు తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనను చేయించాలన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్‌శేఖర్, మండల వ్యవసాయ అధికారి విజయ్‌జ్యోతుకుమార్, వీఏఏలు తదితరులు ఉన్నారు.

బీమా ప్రీమియం చెల్లింపు గడువు పెంపు

పాములపాడు: రబీలో సాగు చేసిన పంటలకు బీమా చేసుకునేందుకు ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 31వరకు గడువు పెంచినట్లు ఏఓ ఫణీశ్వరరెడ్డి తెలిపారు. ఈ నెల 15తో గడువు ముగిసిందన్నారు. అయితే రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం గడువు పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రుద్రకోడుగూడెంలో వైద్య పరీక్షలు

ఆత్మకూరు: మండలంలోని రుద్రకోడుగూడెంలో శనివారం సంచార వైద్య సేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి పవన్‌కుమార్ గర్భిణులను, చిన్నారులను పరీక్షించి చిరువ్యాధులు కలిగిన వారికి మందులను అందించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన మంచినీరు తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, శారదమ్మ, డేటా ఎంట్రీ ఆపరేటర్ రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

ఆత్మకూరు: మండలంలోని నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్, అటవీశాఖ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఎక్సైజ్ ఎస్ఐ పి.జగదీష్, ఫారెస్ట్ సిబ్బంది నల్లమల అటవీ ప్రాంతంలోని వెలుగొండ, మోకాళ్ల కురువ ప్రాంతంలో దాడులు చేసి నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 3400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారీ, సరఫరా చేసే వారి వివరాలు తెలిస్తే సెల్ నంబర్లు 94409 02585, 91772 99067, 83283 07774 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.